రాష్ట్ర అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి

విశాలాంధ్ర-కొమరాడ: రాష్ట్రం ప్రభుత్వం ఆర్థిక అభివృద్ధి ఎదగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి నాయకులతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని గత పాలకులు చేసిన అప్పులతో రాష్ట్రం ప్రభుత్వం ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి సంక్షేమం రెండు సంక్షేమ కళ్ళు ఒకవైపు అభివృద్ధి చేస్తూ పాలన చేస్తున్న చంద్రబాబు నాయుడుకు రాష్ట్ర ప్రజలు రుణపడి ఉంటారని శిశు సంక్షేమ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఆదివారం మండలంలోని మార్కొండ పుట్టి గ్రామంలో సుపారు పారిన తొలి అడుగు కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ. రాష్ట్ర అభివృద్ధికి అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సిద్ధంగా చేసేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వాన్నివిశ్వసించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రాబోయే రోజుల్లో మేనిఫెస్టోలో ప్రతి పథకం అమలు చేస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇప్పటికే అర్హులైన ప్రతి మహిళకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం పథకం అమలు చేసి ప్రతి ఇంటిలో తల్లిదండ్రులకు ధైర్యం కలిగించారని త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ ఆగస్టు 15వ తేదీ నుండి మహిళలకు ఉచిత బస్సు కనిపిస్తామని గుర్తు చేశారు. చంద్రబాబు నాయకత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో రాష్ట్ర ప్రగతికి మరిన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ఏడాది పాలనపై కూటమి ప్రభుత్వం ద్వారా మరోసారి ప్రతిఇంటిలో టిడిపి కుటుంబ సభ్యులను, ప్రజలను కలుసుకునే అవకాశం కలిగిందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్ తూర్పు కాపు డైరెక్టర్ ఎస్ శేఖర్ పాత్రుడు గిరిజన ట్రైకర్ డైరెక్టర్ పువ్వ లావణ్య విక్రం పురం ఎంపీటీసీ దేవకోటి వెంకటనాయుడు ఎంపీటీసీ సంతోషి, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ గొట్టాపు త్రినాధ నాగిరెడ్డి మధుసూదన్ రావు బురిడి వేణు బొంగు భానుజీ బత్తిలి శీను టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కు ధన్యవాదాలు తెలిపిన లబ్ధిదారుడు

విశాలాంధ్ర-పార్వతీపురం: మండలం లోని అడ్డాపుశీల గ్రామపంచాయతీలో గల కోటవానివలస గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమం నిమిత్తం శాసనసభ్యులు బోనెల విజయ్ చంద్ర వెళ్లిన సమయంలో బొన్నాడ తిరుపతిరావు అనే వికలాంగుడు ఎమ్మెల్యేకు తన వినికిడి సమస్యను దీనికి స్పందించిన ఎమ్మెల్యే తన సొంత డబ్బులతో వినికిడి మిషన్ ను కొని అడ్డాపుశీల పంచాయతీగ్రామపెద్దలతో బొన్నాడ తిరుపతిరావుకు అందించారు. తన సమస్యను తెలియజేసిన వెంటనే స్పందించి సొంత డబ్బులతో వినికిడి మిషన్ కొని అందజేసినందుకు తిరుపతిరావు అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు ధన్యవాదాలు తెలిపారు.

కృష్ణపల్లి సర్పంచ్ అకాల మరణం

అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: మండలం లోని కృష్ణ పల్లి పంచాయతీ సర్పంచ్ బోను రామినాయుడు ఆదివారం అకాల మరణం పొందారు.గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యం తో బాధపడుతున్న ఆయన స్వగ్రామమైన కృష్ణపల్లిలో తుదిశ్వాస విడిచారు. వైయస్సార్సీపి విధేయుడుగా పార్టీకు ఎన్నో సేవలు అందించిన రామినాయుడు అకాల మరణం తీరని లోటు అని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు విషయం తెలుసుకున్న ఆయన రామినాయుడు అంతిమయాత్రలో పాల్గొని తుది వీడ్కోలు పలికారు. పార్టీ ఆవిర్భావం నుంచి బలోపేతానికి క్షేత్రస్థాయిలో రామినాయుడు విశేష కృషి అందించారని ,అటువంటి నాయకుడు కోల్పోవడం తీరని లోటు అని టెట్కో చైర్మన్ జమాన ప్రసన్నకుమార్ అన్నారు. అన్ని విధాలుగా రామినాయుడు కుటుంబాన్ని పార్టీ పరంగా ఆదుకుంటామని భరోసా కల్పించారు. ఈ అంతిమయాత్రలో వైసీపీ నాయకులతో పాటు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, కార్యకర్తలతో పాటు పట్టణానికి చెందిన వైఎస్ఆర్సీపి నాయకులు కొండపల్లి బాలకృష్ణ, మండల అధ్యక్షులు బొమ్మి రమేష్,ఎంపీటీసీలు సర్పంచులు, సీతానగరం నాయకులు బొంగురాజు హాజరై అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

మరిపివలస గ్రామంలో సుపరిపాలన

తొలి అడుగు ప్రచారం

విశాలాంధ్ర-సీతానగరం: మండలం లోని సూరంపేట పంచాయతీలోని మరివవలస గ్రామంలో సుపరి పాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. టీడీపీ పార్టీ ఆదేశాలు,ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాలు సూచనతోఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గూర్చి, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించామని గ్రామటీడీపీ క్రియాశీలక నాయకులు కేఎస్ఆర్, బొంగు సురేష్,జక్కుఫకీరునాయుడు, మర్రాపు సత్యనారాయణ, తాన్న సత్యనారా యణ, పెంట శ్రీనివాసరావు, పెంట భాను,మర్రాపు యోగేశ్వరరావు, గుప్తా తదితరులు తెలిపారు.గ్రామంలోని ఇంటింటికీవెళ్ళి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, రైతు సంక్షేమం తదితర పథకాలు గూర్చి వివరించారు. ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం ఏడాది పాలనపై ప్రజలు ఎంతో ఆనందాన్ని వ్యక్తం తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు సాధ్యమని వారు వివరించారు. కార్యక్రమంలో టీడీపీ అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

పనుకుపేటను సందర్శించిన ఎంపీడీఓ,డిప్యూటీ ఎంపీడీఓలు

విశాలాంధ్ర -సీతానగరం: మండలం లోని 35 గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలు తొలగింపు తోపాటు క్లీనింగ్ కార్యక్రమా లను, రక్షిత మంచినీటి పథకాల వద్ద జంగిల్ క్లియరెన్స్, ప్రతీరోజు గార్బేజ్ కలెక్షన్ కార్యక్రమాలు చేస్తున్నట్లు ఎంపీడీవో ఎం ఎల్ ఎన్ ప్రసాద్, డిప్యూటీ ఎంపీడీఓ కుమార్ వర్మలు తెలిపారు. అదివారం వనుకుపేట గ్రామ పంచాయతీనుఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో పలు వీధులను సందర్శించి పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని పిలుపునిచ్చారు. సెక్రెటరీ రోహిణీ పాల్గొన్నారు. మండలంలోని 35 గ్రామపంచాయతీలో ఉదయం 6 గంటలకు పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది హాజరై స్థానికులకు తడి చెత్త పొడి చెత్తపై అవగాహన కల్పిస్తూ ఐవి ఆర్ ఎస్ కార్యక్రమాలను పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.

అన్ని కార్యాలయాల్లో పిజిఆర్ఎస్ నిర్వహించాలి

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదికను అన్నికార్యాల యాల్లో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. అన్ని కార్యాలయాల్లో ప్రజల సమస్యలు స్వీకరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిజిఆర్ఎస్ వివరాలు 1100 నంబరుకు ఫోన్ చేసి తెలుసు కోవచ్చున్నారు. అర్జీదారులు మీ కోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లోనూ అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. అర్జీల నమోదు, నమోదైన అర్జీల స్థితి, దానికి సంబంధించి సమాచారం తెలుసుకొనుటకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని తెలిపారు.

జగజ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-బెలగాం: స్వాతంత్ర్య సమర యోధులు, మాజీ ఉపప్రధాని కీర్తిశేషులు బాబు జగజ్జీవన్ రామ్ 39వ వర్ధంతి సందర్భంగా ఆది వారం పార్వతీపురం సౌందర్య నగర్ కూడలిలో గల బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పార్వతీపురం మాదిగ ఉద్యోగుల సమాఖ్య గౌరవాధ్యక్షులు పొట్నూరు జయప్రసాద్, అధ్యక్షులు కాగాన సాల్మన్, ప్రధాన కార్యదర్శి కాగాన విజయ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్పిఎస్ ఎంఈఎఫ్ నాయకులు, సభ్యులు చేరుకొని బాబు జగజ్జీవన్ రామ్ కి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా బాబు జగజ్జీవన్ రామ్ స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని, కేంద్రమంత్రిగా, దేశ ఉప ప్రధానిగా అణగారిన వర్గాలకు ఆయన చేసిన కృషిని గుర్తుచేసుకుని కీర్తించారు. కార్యక్రమంలో స్థానిక ఎంఈఎఫ్ సభ్యులు వై. నిర్మలాకుమారి, పెంకి నారాయణరావు, గుంట గంగరాజు, జొన్నాడ సురేష్, ఎన్.ప్రసాద్, రమణ ప్రత్యేక ఆహ్వానితులుగా ఎంఆర్పిఎస్ ఇంచార్జి బోస్ మన్మధరావు, జిల్లా ఎంఆర్పిఎస్ అధ్యక్షులు గొడబ ప్రభాకర్ రావు హాజరయ్యారు.

జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

విశాలాంధ్ర-సీతానగరం: ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీపీఎం, సీటు, భవన నిర్మాణ కార్మికుల సంఘం, క్లాప్ మిత్రల సంఘం నాయకులు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో సమ్మెకు మద్దతుగా ప్రచారాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ సంఘాలకు చెందిన నాయకులు రెడ్డి వేణు, రెడ్డి ఈశ్వరరావు, రెడ్డి రమణమూర్తి, గవర వెంకటరమణ రాయిపల్లి రాము, గౌరు తదితరులు అన్ని వర్గాల వారి పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు.

గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కొరవడిన సంక్షేమం

బాధ్యతా రహితంగా ఉన్న వార్డెన్ ను సస్పెండ్ చేయాలి....

ఎఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ డిమాండ్



విశాలాంధ్ర-బెలగాం/పార్వతీపురం రూరల్: పార్వతీపురం మండలం డోకిశీల ఆశ్రమ పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల సంక్షేమంపై బాధ్యతా రహితంగా ఉన్న వార్డెన్ ను సస్పెండ్ చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎస్ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆదివారం వసతిగృహాన్ని సందర్శించడం జరిగిందన్నారు. మెనూ ప్రకారంగా భోజనం పెట్టడం లేదని విద్యార్థులు తెలియజేశారన్నారు. ఆదివారం మెనూలో బిర్యానీ మరియు చికెన్ ఉంటే అన్నం మరియు చికెన్ పెట్టారని తెలియజేశారు. చికెన్ లో మీల్ మేకర్ కలిపి విద్యార్థులకు పెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు. వసతిగృహం చెత్తాచెదారాలతో నిండుకుందని, దానిని విద్యార్థులే శుభ్రపరచడం చూస్తుంటే చాలా బాధ కలిగిందని తెలిపారు. అలాగే వసతి గృహంలో విద్యార్థులు ఫోన్లతో ఆడుకోవడం చూసి ఆశ్చర్యం కలిగింద న్నారు. అక్కడ పట్టించుకునే వారే లేక విద్యార్థులు రోడ్లపై తిరుగుతున్నారని తెలియచేశారు. విద్యార్థులకు ఏమైనా జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. నాణ్యమైన భోజనం అందడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తెలియజేశారన్నారు. అక్కడ పనిచేస్తున్న వాచ్మెన్ విద్యార్థుల మధ్యలో ధూమపానం చేయడం చాలా బాధాకరమన్నారు. అక్కడ పనిచేస్తున్న వార్డెన్ 5 గంటలకు వెళ్ళిపోతున్నారని విద్యార్థులు తెలియచేశారన్నారు. రాత్రి సమయంలో ఎవరూ లేకపోవడం వలన విద్యార్థులు బయట తిరుగుతున్నారని, పూర్తిస్థాయిలో బాత్రూంలు లేక విశ్వసర్పాల మధ్య కాలకృత్యాలు తీర్చుకుంటున్నామని చెప్పడంతో ఆవేదన వ్యక్తం చేసామన్నారు. తక్షణమే నిర్లక్ష్యంగా ఉన్న వార్డెన్ ను సస్పెండ్ చేయాలని కోరారు. పేద విద్యార్థులకు పూర్తిస్థాయిలో సంక్షేమం అందించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే విజయ్ చంద్ర దాతృత్వం

విశాలాంధ్ర-పార్వతీపురం రూరల్: ఏదైనా సమస్య పరిష్కారం కావాలన్నా, పేదవాడికి చిన్నపాటి సహాయం అందాలన్నా నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన ఈ రాజకీయ తరుణంలో అందుకు విరుద్ధంగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర అనునిత్యం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్య తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కారం చూపుతూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని అడ్డాపు శీల పంచాయతీ బంటు వాని వలస గ్రామంలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ఆయన ప్రతి గడపను సందర్శిస్తూ ప్రజలతో మమేకమయ్యారు. ఈ తరుణంలో కోట వాని వలస గ్రామానికి చెందిన జొన్నాడ తిరుపతిరావు అనే వ్యక్తి తనకు వినికిడి యంత్రం కావాలని ఎమ్మెల్యేకు సూచనప్రాయంగా తన ఆవేదనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజీగా ఉన్నప్పటికీ ఎమ్మెల్యే బాధితుడి ఆవేదనను మెదడులో ఉంచుకొని , తిరుపతిరావు అవసరమైన వినికిడి యంత్రాన్ని సొంత డబ్బులతో కొనుగోలు చేసి ఎవరికీ చెప్పకుండా ఆ పార్టీ కార్యకర్తలతో తిరుపతిరావు ఇంటికి ఆదివారం పంపిం చారు. వినికిడి యంత్రాన్ని అందుకున్న ఆ కుటుంబీకులు ఆశ్చర్యానికి గురై, గ్రామ పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు విషయాన్ని తెలియజేసినప్పటికీ ఎంతో గుర్తుగా మెదడులో ఉంచుకొని వినికిడి యంత్రం పంపించడం ఆశ్చర్యానికి లోనయ్యామని కుటుంబ సభ్యులు వివరించారు. అంతేకాకుండా ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతూ ఆ కుటుంబం ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర దాతృత్వాన్ని చూసి పార్టీ నాయకులతో పాటు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పాడేరు మాతా శిశువు ఆసుపత్రిలో మాత శిశువులకు రక్షణ ఏది?

మేడమ్ గారు రావాలంటూ జపం చేస్తున్న సిబ్బంది

ఎందుకంత నిర్లక్ష్యం అంటున్న బంధువులు

=విశాలాంధ్ర-పాడేరు: అల్లూరి జిల్లా పాడేరు ప్రధాన కేంద్రంలో గల మాతా శిశు వైద్య ఆసుపత్రిలో మాతలకు, శిశువులకు రక్షణ లేకుండా పోయింది. దీనికి గల కారణం ఇక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఆసుపత్రికి పురిటి నొప్పులతో వస్తున్న స్త్రీ మూర్తులపై కనీసం జాలి, దయ లేకుండా వారి ప్రాణాలు పోతే మనకెందుకులే మన జీతాలు మనకు వస్తున్నాయి కదా అనే విధంగా వ్యవహరిస్తున్నారు. దీనికి నిదర్శనం నేడు జరిగిన సంఘటనే దీనిపై నేడు ఆసుపత్రికి ప్రసవంకు వచ్చిన ఒక గిరిజన గర్భిణీ యొక్క కుటుంబీకులు మాట్లాడుతూ అయ్యా తాము పెదబయలు మండలం పెద్దకోడాపల్లి పంచాయతీ బొండాపుట్టు గ్రామానికి చెందిన గిరిజనులము మా పాప పురుడు నిమిత్తం ఉదయం 10:30 సమయంలో మేము పాడేరు మాతా శిశు వైద్య విభాగం ఆసుపత్రికి తీసుకువచ్చామని అయితే ఉదయం నుండి ఇప్పటివరకు ఇక్కడ సిబ్బందిని ఏమి అడిగినా మా డాక్టర్ మేడం రావాలి డాక్టర్ మేడం రావాలి అంటున్నారు.కనీసం ఒక మంచం అయినా కేటాయించండని బ్రతిమలాడినా దానికి మా మేడం రావాలని సమాధానం చెప్పడంతో ఉదయం నుండి ఇక్కడే పడిగాపులు కాస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అయ్యా అధికారులు గుర్తించాల్సిన ముఖ్య విషయం ఏమిటంటే మా పాపకు ప్రసవ సమయం తేదీ రెండు రోజులు ముందుగానే తీసుకొచ్చామని ఎందుకంటే మా గ్రామం నుండి వచ్చేందుకు మధ్యలో గల నది పొంగిపోతుందనే భయంతో మేము తల్లి బిడ్డ క్షేమంగా ఉంటారని ఆస్పత్రికి తీసుకువచ్చాము. అయితే ఇక్కడ ఆసుపత్రి తీరు వీళ్ళ ప్రాణాలు పోతే మనకెందుకులే అనేలా వ్యవహరించడం నిజంగా బాధాకరమని తెలిపారు. ఏదిఏమైనాప్పటికీ ఎంత ఆదివారం అయినా జిల్లా ప్రధాన కేంద్రంలో స్త్రీ మూర్తులకు కేటాయించిన ఆసుపత్రిలో ఇంత సమయం కావస్తున్న ఒక డాక్టర్ కూడా లేకపోవడం దౌర్భాగ్యం అనే చెప్పాలి. మరి ప్రభుత్వ ఆసుపత్రులకు సంబంధించి ఆసుపత్రికి వెళ్లిన రోగులు ఇబ్బందులు పడుతున్నారు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు కనీసం మౌలిక సదుపాయాలు లేవని పని పత్రికల్లో మీడియాలో కథనాలు అనేక సమస్యలపై కథనాలు వస్తున్నా ఎటువంటి మార్పు కనబడటం లేదు. గిరిజనులకు వైద్య సేవలపై కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని ఒకవైపు ప్రభుత్వం మరోవైపు అధికారులు చెబుతున్నారు మరి ఇటువంటి సంఘటన చోటు చేసుకుంటున్నాయంటే ఇది బూటక మాటలని వైద్యం విషయంలో గిరిజనులకు అందని ద్రాక్షలా మిగిలింది అనేది నేరుగా కనిపిస్తుంది. మరి ఇప్పటికైనా అధికారులు మేల్కొని నిర్లక్ష్య ధోరణిగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకొని గిరిజనులకు పూర్తిస్థాయిలో వైద్య సేవలు అందించాలని పలువురు కోరుతున్నారు.

మంచినీటికి అష్టకష్టాలు...

మండల కేంద్రాన్ని ఆశ్రయించిన గిరి మహిళలు

ఏడాది నుంచి మంచినీటికి అవస్థలే ..

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మంచినీటి సౌకర్యం లేక అష్ట కష్టాలు పడుతున్నామని గిరి మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని పోతంగి పంచాయితీ జాకర వలస గ్రామానికి చెందిన గిరి మహిళలు ఏడాది పాటుగా మంచినీటి సౌకర్యం లేక అష్టకష్టాలు పడుతూ సమీపంలో గల వేరే వేరే గ్రామాలకు వెళ్లి మంచినీరు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింద ని జాకర వలస గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ మండల అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని గిరి మహిళలు వాపోతున్నారు. గ్రామంలో మంచినీటి అందించే బోరు మరమ్మతుగ్గురై ఏడది అవుతున్నప్పటికీ కూడా అధికారులకు విన్నవించిన పట్టించుకోకపోవడం విచారకరమని గిరి మహిళలు వాపోతున్నారు. ఏడాది నుంచి మంచినీటి సౌకర్యం కల్పించాలని మండల అధికారులకు అనేక మార్లు విన్నవించిన మంచినీటి సౌకర్యం కల్పించడం లేదని గ్రామస్తులు అంటున్నారు. మంచినీటి సౌకర్యం లేక గెడ్డవాగుల కలుషితనీరు వినియోగించి రోగుల బారిన పడుతున్నామని గిరి మహిళలు ఆందోళన చెందుతున్నారు. అధికారులకు విన్నవించి విన్నవించి అలసిపోయి మంచినీటి కోసం మండల కేంద్రానికి ఆశ్రయించవలసిన పరిస్థితి ఏర్పడిందని, మండల కేంద్రం నుంచి కిలోమీటర్ దూరం వరకు మంచినీటి తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని గ్రామ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామంలో మంచినీటి సౌకర్యం కల్పించాలని గిరి మహిళలు కోరారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు 51 జిఓ ఉత్తర్వులు రద్దు చేయాలి

ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: హైడ్రో పవర్ ప్రాజెక్టు 51 జీవో ఉత్తర్వులు తక్షణమే రద్దు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. మండలంలోని కండ్రుం పంచాయతీ జాకర వలస గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో 51 జీవో ఉత్తర్వులు అనుమతులు రద్దు చేయాలని జీవో కాపీ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెద్దకోట గ్రామపంచాయతీలో ఆదాని కంపెనీ హైడ్రో పవర్ ప్రాజెక్టుకు పీసా గ్రామ సభకు సంప్రదించకుండా ఏకపక్షంగా అనుమతులు ఇస్తూ జీవో నెంబర్ 51 ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 51 తక్షణమే రద్దుచేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చీడిపల్లి, చల్దిగెడ్డ లో ఆశ వర్కర్లను నియమించాలి

అల్లూరి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి సుమర్ల

విశాలాంధ్ర-కొయ్యూరు: మండలంలో అతి మారుమూల పంచా యతీ పరిధిలోగల చీడిపల్లి, చల్దిగెడ్డ గ్రామాల్లో ఆశా వర్కర్లను నియమించాలని వైఎస్ఆర్సిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సుమర్ల సూరిబాబు డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో ఆశా వర్కర్ల లేకపోవడంతో సీజనల్ వ్యాధులు బారిన పడిన రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. గ్రామాల్లో ఆశా వర్కర్లు లేకపోవడంతో ప్రాథమికంగా వైద్య సేవలు అందక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని వీటిని దృష్టిలో ఉంచుకొని గిరిజనుల ఆరోగ్యం పై శ్రద్ధ వహించి ఐటీడీఏ పీవో అభిషేక్ గౌడ్, డి ఎం అండ్ హెచ్ ఓ. విశ్వేశ్వర నాయుడు స్పందించి తక్షణమే పై గ్రామాల్లో ఆశా వర్కర్లను నియమించి మారుమూల ప్రాంత గిరిజనులు ఆరోగ్యం కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వర్కింగ్ ప్రెసిడెంట్ కంకిపాటి శివకుమార్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ జయంతి వేడుకలకు ఏర్పాట్లు

వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్



విశాలాంధ్ర-జీకే వీధి : అల్లూరి జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ఆదేశాలు మేరకు మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి వేడుకలు మండల కేంద్రం లో నిర్వహించడం జరుగుతుందిని వైసిపి మండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్ అన్నారు. ఆయన మాట్లాడుతూ మండలం లో జడ్పిటిసి, ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, నియోజకవర్గం, జిల్లా, మండల స్థాయిలో వివిధ పదవులలో ఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు వైసీపీ కుటుంబ సభ్యులు అందరు విధిగా మంగళవారం ఉదయం 9 గంటలకు గూడెం కొత్త వీధి మండల కేంద్రం వద్ద హాజరై వైఎస్ఆర్ జయంతి కార్యక్రమం జయప్రదం చేయాల్సిందిగా వైసిపిమండల అధ్యక్షులు కంకిపాటి గిరి ప్రసాద్,ఎంపీపీ బోయని కుమారి కోరారు.

ప్రసవాల నమోదు తప్పనిసరి : డీఎంహెచ్ఓ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: ఆసుపత్రి జరిగే ప్రసవాలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేసి అప్పుడే జన్మించిన నవజాత శిశువులకు జనన ధ్రువపత్రాలు అందజేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విశ్వేశ్వర నాయుడు అన్నారు. మండల కేంద్రం లో ఆదివారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది రోజువారి హాజరు పట్టిక మందుల గదిని క్షుణంగా పరిశీలించారు. మలేరియా వ్యాధులు ఎన్ని నమోదయ్యాయి, ప్రసవాలు నెలకు ఎన్ని జరుగుతున్నాయి అనే దానిపై అడిగి తెలుసుకున్నారు. దీనికి ముందు ఆసుపత్రి అపరిశుభ్రంగా ఉండడంతో అసహనం వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు పిహెచ్సి, ఆశ, ఏఎన్ఎం ఆరోగ్య సహాయకుల దగ్గర మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టమన్నారు. ప్రసవాల అనంతరం జనన ధ్రువపత్రంతోపాటు ఎన్టీఆర్ బేబీకిట్లు అందజేయాలన్నారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో ఏఎన్ఎం హెచ్వీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

పార్టీ శ్రేణుల మధ్య గ్రూపులు సృష్టిస్తున్న పార్టీ పరిశీలకులు

టిడిపి మాజీ మండల అధ్యక్షుడు బేరా సత్యనారాయణ

విశాలాంధ్ర-చింతపల్లి: పాడేరు నియోజకవర్గ తెదేపా పరిశీలకులు వ్యవహరిస్తున్న తీరు పార్టీ శ్రేణులలో గ్రూపులు సృష్టించే విధంగా ఉందని ఆ పార్టీ చింతపల్లి మాజీ మండలాధ్యక్షుడు బేరా సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెదేపా సీనియర్ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కమిటీ నుంచి మండల కమిటీ ఎన్నికల వరకు పరిశీలకులు కేవలం ఒక వర్గానికి మాత్రమే పదవులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించాల్సిన మండల కమిటీని పాడేరులో నిర్వహించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండలానికి చెందిన నాయకులు, కార్యకర్తలు ఏకాభిప్రాయంతో ఎన్నుకోవాల్సిన మండల కమిటీని పాడేరులో నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్ ఒక వర్గానికి చెందిన వ్యక్తులకే పదవులు కేటాయించడం బాధాకరమన్నారు. నియోజకవర్గంలో పరిశీలకుల చర్యల వల్ల పార్టీ బలహీన పడుతుందని వర్గ విభేదాలు, గ్రూపు రాజకీయాలు పెంచి పోషిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చింతపల్లి మండలంలో సమర్థవంతమైన నాయకులు ఉన్నప్పటికీ గత ఐదేళ్లు పనిచేసిన వ్యక్తికే మళ్లీ అధ్యక్ష పదవి కట్టబెట్టడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గ, మండల పరిశీలకుల తీరు పై రాష్ట్ర అధినాయకత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. పార్టీని ఏకతాటిపై నడిపించాల్సిన పరిశీలకులు వివక్షత చూపడం బాధాకరమని, ఆయన వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చింతపల్లి మండలానికి నాయకులు, కార్యకర్తల సమక్షంలో నూతన కమిటీని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు, మండల మాజీ ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు బండి రమణ, గెమ్మెల దేవుడు బాబు, గడుతూరి రాజారావు, బాలకృష్ణ, బుజ్జి బాబు, సత్యనారాయణ, పూజారి నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

వాహనాలకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలి

- హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం
- లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం
- చింతపల్లి ఎస్ ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి: వాహనాలు నడిపే వాహనదారులకు వాహనాలకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని ఎస్ ఐ వెంకటేశ్వర రావు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతపల్లి ఏ ఎస్ పి నవజ్యోతి మిశ్రాల ఆదేశాల మేరకు చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు సూచనలతో స్థానిక హనుమాన్ కూడలిలో సిబ్బందితో కలసి వాహనాల తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో వాహనా లను నిలిపి ప్రతి వాహనాన్ని బృందంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనుమానితులను ప్రశ్నించ డంతోపాటు వారి వద్దనున్న బ్యాగులను నిశితంగా పరిశీలించారు . ఈ క్రమంలో నిలిపిన వాహనదారులకు లైసెన్సులు ఉంది, లేనిది క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించుకోవడం నేరంకింద పరిగణించబడుతుం దన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, అదే క్రమంలో వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులు ఖచ్చితంగా ఉండాలని సూచించారు. త్రిబుల్ డ్రైవింగ్, పరిమితికి మించిన వేగాన్ని ప్రదర్శించడం (ర్యాస్ డ్రైవింగ్), ప్రమాదాలకు కారకులు అవుతున్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండడం, హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ వంటి కనీస నిబంధనలను విధిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చింతపల్లి మీదుగా ఇతర ప్రాంతాలకు వెళుతున్న అన్ని రకాల వాహనాలను ఆపి, తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తొలిఏకాదశి సందర్భంగా శ్రీవేణుగోపాలస్వామి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో పూజలు



విశాలాంధ్ర-సీతానగరం: ఆషాఢ మాసంలో వచ్చే తొలి ఏకాదశిను హిందు వుల మొదటి పండగని, తొలిఏకాదశి నాడు శ్రీమహావిష్ణువుని ప్రార్థిస్తే మంచి జరుగుతుందన్న నమ్మకంతో భక్తులు ఆదివారంనాడు మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాలస్వామి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయాలకు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. నేటికాలంలో ఎవరు ఏపనిచేయాలన్న తిథిచూస్తారని, ఏకాదశి తిథిఉంటే చాలా మంచిదని ప్రజల నమ్మకమన్నారు. 24 ఏకాదశిలలో ఆషాడమాసంలో వచ్చే తొలిఏకాదశి రోజున శ్రీమహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్తారని పురాణాలు తెలియజేస్తున్నాయని, దీన్ని శయనఏకాదశి అనికూడా అంటారని ఆలయప్రధానఅర్చకులు శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, శ్రీనివాసరావులు తెలిపారు. శయన ఏకాదశినుండి నాలుగుఏకాదశిలవరకు గల కాలాన్ని చాతుర్మాసాలుగా పిలుస్తారని, ఈ కాలంలో జీయర్లు, మఠాధిపతులు, సన్యాసులు దీక్షలను భక్తిశ్రద్ధలతో చేస్తారన్నారు. శయన ఏకాదశిలో నిద్రలోకి వెళ్ళిన స్వామివారు కార్తీక శుద్ధ ఏకాదశినాడు నిద్రమేల్కొంటారన్నారు. దానిని ఉత్థాన ఏకాదశి అంటారన్నారు. తెలుగు సంవత్స రం చైత్రమాసంతో ప్రారంభమైనట్లే ఏకాదశిలో తొలిఏకాదశితో సంవత్సరం ప్రారంభమవుతుందన్నారు. ఏకాదశి నాడు శ్రీమహావిష్ణువుకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తే ఆకుటుంబానికి మంచి జరుగుతుందని పురాణాలు తెలియజేస్తున్నట్లు అర్చకులు తెలిపారు. శ్రీవేణుగోపాలస్వామివారిని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం నాడు తొలిఏకాదశి సందర్భంగా భక్తుల తెచ్చిన బ్రహ్మకమలం, తులసిమాల, సంపంగిమాలలతో పాటు వివిధరకాల పూలతో అలంకరణ చేయడంతో ముగ్ధమనోహర అలంకార ప్రియుడై కొలువు తీరారు. ఈరోజునుండి కార్తీక శుద్ధ ఏకాదశి వరకు శుక్లపక్ష ఏకాదశితిథులలో ఎవరైతే ఉపవాస దీక్షచేస్తారో వారికి శ్రీమహావిష్ణువు (శ్రీలక్ష్మీనారాయణస్వామి అనుగ్రహం, శ్రీవేణుగోపాలస్వామి అనుగ్రహం) అనుగ్రహం పరిపూర్తిగా లభిస్తుందని అర్చకులు తెలిపారు. ఏకాదశినాడు శ్రీమహావిష్ణువును పూజించిన వారికి మోక్షం కలుగుతుందని పురాణాలు తెలియజేస్తున్నాయన్నారు. ఆదివారం జరిగిన పూజా కార్యక్రమంలో ఆలయధర్మకర్త దంపతులు చెలికాని వెంకటగోపాలకృష్ణ భారతిలతో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: మండలం లోని కించుమండ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులను పాఠశాల డిప్యూటీ వార్డెన్ రాంబాబు చే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించిన సామాగ్రిని విద్యార్థులు భద్రపరచుకొని సక్రమంగా వినియోగించుకోవాలని చెప్పారు.

60 పెంపుడు కుక్కలకు వ్యాధినిరోధక టీకాలు

విశాలాంధ్ర-బలిజిపేట: ఈరోజు ప్రపంచ జూనోసిస్ డే సందర్భముగా బలిజిపేట మండలము లో గల పశు వైద్య కేంద్రాలలో 60 పెంపుడు కుక్కలకు పిచ్చి కుక్క వ్యాధి (రేబిస్)రాకుండా నివారణకై ఉచితంగా టీకాలు వేశారు. దీనిలో భాగముగా మనుషులు నుండి పశు పక్షాదులు కు, పశు పక్షాదులు నుండి మనుషులకు సోకే వ్యాధుల పట్ల అప్రమత్తం గా ఉండాలని సూచించడం జరిగింది ఈ కార్యక్రమం లో మండల పశువైద్యాధికారి గణేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ రాజేష్

విశాలాంధ్ర -సీతానగరం: స్థానిక హనుమాన్ జంక్షన్ వద్ద ఆదివారం సాయంత్రం వాహనాలను ఎస్సై ఎం.రాజేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. వాహనదారులు తప్పనిసరిగా అన్ని ధ్రువీకరణ పత్రా లు కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, రోడ్డు నియమ నిబంధనలను తూచా తప్పక పాటించాలని తెలిపారు. రోడ్డు నియమ నిబంధనలు ప్రకారం లైసెన్స్ లేకపోతే పదివేల రూపాయలు అపరాధ రుసుము చెల్లించాలని,ఇన్సూరెన్స్ లేకపోతే 2వేలు, హెల్మెట్ ధరించకపోతే వేయి రూపాయలు అపరాదరసము చెల్లించాలని తెలిపారు. వాహనదారులు వీటన్నింటిని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసరావు, హెచ్ సి తిరుపతి, పోలీస్ కానిస్టేబుల్ నరేష్, డ్రైవర్ సురేష్ లు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలు

విశాలాంధ్ర -సీతానగరం: ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా ఆదివారంనాడు సీతానగరం పశువైద్య కేంద్రం లో పెంపుడు కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలను వేసే కార్యక్రమాన్ని పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ బొత్స శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు తమపెంపుడు కుక్కలను తీసుకొనిరాగా టీకాలు వేయడంతోపాటు పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు ఆయన తెలిపారు. నేటికాలంలో ఎక్కువ మంది పెంపుడు కుక్కలను పెంచుతున్నందున ఇంట్లో తీసుకోవలసిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జంతువులకువచ్చే జూనోటిక్ వ్యాధుల గూర్చి వివరించారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ శ్రీను, పశు వైద్య శాఖ సిబ్బంది, గోపాలమిత్ర పాల్గొన్నారు.

బగ్గందొరవలస, నిడగల్లులో పెంపుడు కుక్కలకు టీకాలు

విశాలాంధ్ర -సీతానగరం: ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా ఆదివారంనాడు బగ్గందొరవలస, నిడగల్లు పశు వైద్య కేంద్రంలలో పెంపుడు కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలను వేసేకార్యక్రమాన్ని పశువైద్యశాఖడాక్టర్ ఎస్ రామారావుఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు తమపెంపుడు కుక్కలను తీసుకొనిరాగా టీకాలు వేయడంతోపాటు పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు ఆయన తెలిపారు. నేటికాలంలో ఎక్కువ మంది పెంపుడు కుక్కలను పెంచుతున్నందున ఇంట్లో తీసుకోవలసిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. జంతువులకు వచ్చే జూనాటిక్ వ్యాధుల గూర్చి వివరించారు. ఈకార్యక్రమంలో ఆయాపశు వైద్యకేంద్రాల సిబ్బంది, సచివాలయ వెటర్నరీ సహాయకులు,గోపాలమిత్రలు,రైతులు, పెంపుడు జంతువులు యజమానులు పాల్గొన్నారు.

కూటమి సర్కారు కుయుక్తులు గమనించండి...!

ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ బాలయ్య, సర్పంచ్ పుష్పలత, మండల అధ్యక్షుడు గణబాబు

విశాలాంధ్ర-చింతపల్లి: కూటమి ప్రభుత్వం కుయుక్తులన్ని ప్రజలు గమనిస్తున్నారని ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, సర్పంచ్ దురియా పుష్పలత, వైకాపా మండల అధ్యక్షుడు పాంగి గణబాబు లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాల పేరుతో ప్రజలను వంచించిందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఏడాదిలోపే అమలు చేస్తామన్న తెదేపా నాయకుల మాటలు నీటి మూటలు అయ్యాయన్నారు. పెన్షన్ మినహా కూటమి సర్కారులోని తెదేపా ప్రభుత్వం ఏడాదిలో ఏ ఒక్క హామీ నెరవేర్చలేదన్నారు. తల్లికి వందనం పేరిట ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి విద్యార్థుల తల్లుల ఖాతాలలో 15 వేల రూపాయలు జమ చేస్తామన్న హామీ పూర్తిస్థాయిలో నెరవేర్చకుండా 2000 రూపాయలు కోత విధించి 13 వేల రూపాయల చొప్పున జమ చేయడం మాట తప్పడం కాదా అని వారు ప్రశ్నించారు. మొదటి ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్, ఈ ఏడాదిలో తల్లికి వందనం మినహా మిగిలిన నాలుగు పథకాలను ఈ ఏడాది కాలంలో అమలు పరచడంలో కూటమి ప్రభుత్వంలోని తెదేపా వైఫల్యం చెందిందన్నారు. ఏడాదిలో మూడు ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల హామీ అసం పూర్తిగా నిలిచిందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం జాడే లేదన్నారు. 18 ఏళ్ళ నిండిన ప్రతి మహిళకు ప్రతి నెల 1500 రూపాయలు ఇస్తామన్న హామీ, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న వాగ్దానం నేటికీ నెరవేరలేదన్నారు. నిరుద్యోగ భృతి నీరుగారి పోయిందన్నారు. ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూపాయలు ఇస్తామన్న మాటే మరిచారన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ అయినప్పటికీ రైతుల ఖాతాలలో జమ చేస్తామన్న నగదు జమ చేయకపోవడం కూటమి సర్కారు రైతులకు చేస్తున్న మోసం కాదా అని వారు ప్రశ్నించారు. అధికారంలోకి రావడమే ప్రత్యేక ఎజెండాగా పెట్టుకున్న కూటమి పార్టీలు అమలు సాధ్యం కానీ హామీలను గుర్తించి ప్రజలను నిలువునా మోసగించారని ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని వారు జోస్యం చెప్పారు.

వాహనాలకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలి

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం

లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటాం

చింతపల్లి ఎస్ ఐ వెంకటేశ్వరరావు

విశాలాంధ్ర-చింతపల్లి: వాహనాలు నడిపే వాహనదారులకు వాహనాలకు సంబంధించిన రికార్డులు పక్కాగా ఉండాలని ఎస్ ఐ వెంకటేశ్వర రావు అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్రాల ఆదేశాల మేరకు చింతపల్లి సర్కిల్ ఇన్స్ పెక్టర్ ఎం వినోద్ బాబు సూచనలతో స్థానిక హనుమాన్ కూడలిలో సిబ్బందితో కలసి వాహనాల తనిఖీల కార్యక్రమం నిర్వహించారు. ఈ క్రమంలో వాహనా లను నిలిపి ప్రతి వాహనాన్ని బృందంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనుమానితులను ప్రశ్నించడంతోపాటు వారి వద్దనున్న బ్యాగులను నిశితంగా పరిశీలించారు. ఈ క్రమంలో నిలిపిన వాహనదారులకు లైసెన్సులు ఉన్నది , లేనిది క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండాలన్నారు. పరిమితికి మించిన ప్రయాణికులను ఎక్కించుకోవడం నేరం కింద పరిగణించబడుతుందన్నారు. ద్విచక్ర వాహన దారులు విధిగా హెల్మెట్ ధరించాలని, అదే క్రమంలో వాహనాలకు సంబంధించిన అన్ని రికార్డులు ఖచ్చితంగా ఉండాలని సూచించారు. త్రిబుల్ డ్రైవింగ్, పరిమితికి మించిన వేగాన్ని ప్రదర్శించడం (ర్యాస్ డ్రైవింగ్), ప్రమాదాలకు కారకులు అవుతున్న వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. వాహనదారులు లైసెన్స్ కలిగి ఉండడం, హెల్మెట్ ధరించడం, వేగ నియంత్రణ వంటి కనీస నిబంధనలను విధిగా పాటించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా చింతపల్లి మీదుగా ఇతర ప్రాంతాలకు వెళుతున్న అన్ని రకాల వాహనాలను ఆపి, తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవ-పీయం కిసాన్

పథకంపై ముచ్చటించిన జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్

విశాలాంధ్ర-పార్వతీపురం: ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం త్వరలో ఇవ్వనున్న అన్నదాత సుఖీభవ పథకం, కేంద్ర ప్రభుత్వం ఇవ్వనున్న పీయంకిసాన్ పథకంపై జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ విశాలాంధ్రతో పలుఅంశాలను ఆదివారం నాడు ముచ్చటించి రైతుల సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. అర్హతగల ప్రతిరైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000/- ఆర్థిక సహాయంను అన్నదాత సుఖీభవ పథకం, పిఎం కిసాన్ పథకముల గూర్చి తెలియజేస్తూ, దానికి సంబంధించిన విధివిధానాలను జిల్లా వ్యవసాయ అధికారి రాబర్ట్ పాల్ విశాలాంధ్రకు పూర్తిస్థాయిలో వివరించారు. సాగు భూమిని కలిగి ఉన్న భూస్వామి రైతుకుటుంబాలకు మరియు అటవీభూమి సాగుదారు కుటుంబాలకు పీయంకిసాన్ పథకం కింద కేంద్ర ప్రభుత్వం అందించే సంవత్సరానికి రూ.6,000/- లు ఆర్థికసహాయంతో కలిపి సంవత్సరానికి ఎన్డీఏ ఉమ్మడి ప్రభుత్వం ప్రకటించే అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20,000/-లు ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. రాష్ట్రంలోని అర్హులైన భూమిలేని సాగుదారులందరికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బడ్జెట్ కేటాయింపు నుండి సంవత్సరానికి రూ.20,000/- ఆర్థిక సహాయం అందించబడుతుందన్నారు. ఈపథకంలో అర్హులను గుర్తించడం కోసం రెవిన్యూ వెబ్ ల్యాండ్ లో ఉన్న భూయజమానుల డేటా మరియు అటవీశాఖకి సంబంధించిన గిరిభూమి పోర్టల్ నుండి అటవీ భూమి సాగుదారుల డేటాను తీసుకొని అన్నదాత సుఖీభవ పోర్టల్ ద్వారా గ్రామ స్థాయిలో వెరిఫికేషన్ జరిపి తద్వారా ఆమోదించబడిన డాటాను ప్రతిపాదించిన మార్గదర్శకాల ప్రకారం రాష్ట్ర స్థాయిలో ధృవీకరణ చేయడం జరుగుతుందన్నారు. ధ్రువీకరణ జరిగిన తరువాత ఈపథక లబ్ధి పొందుటకు అర్హులను మరియు అనర్హులను గుర్తించడం జరుగుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ - పీయంకి సాన్ పథకం లో రైతు యొక్క అర్హత లేదా అనర్హతస్థితి(స్టేటస్)ను అన్నదాత సుఖీభవ పోర్టల్ యుఆర్ఎల్ లో క్నో యువర్ స్టేటస్ ద్వారా రైతు యొక్క అర్హత స్థితి లేదా అనర్హతకు గల కారణాలు తెలుసుకొనవచ్చునని చెప్పారు. ఈ పథకానికి అనర్హులుగా గుర్తించినా గాని వారు అర్హులయినట్లయితే రైతులు తమయొక్క అనర్హతకుగల కారణాలను తెలుసుకున్న తరువాత అందుకు సంబంధించిన పత్రాలతో సంబంధిత రైతు సేవాకేంద్రం లోని అసిస్టెంట్ ను సంప్రదించి వీరి యొక్క వివరాలు గ్రీవెన్స్ మోడ్యులలో దరఖాస్తు చేసుకొనవచ్చునని చెప్పారు.కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పియం కిసాన్ పథక లబ్ధి భూమిలేని ఓసీ, బిసి, ఎస్సీ, ఎస్టీ కౌలు రైతులు ఈపథకం యొక్క లబ్ధిని పొందడానికి ముందుగా వారు కౌలు గుర్తింపు కార్డును పొంది అలాగే ఖరీఫ్లో ఇ-పంటలోనమోదు చేసుకోవాలన్నారు. అర్హతాప్రమాణాల ప్రకారం వీరికి కూడా ఈ పథకం లబ్ధి జరుగుతుందన్నారు. కౌలురైతులకు మొత్తంలబ్ధి రెండు విడతలలో అక్టోబరు మరియు జనవరి నెలల్లో అందించడం జరుగుతుందన్నారు. డి- పట్టాదా రులు, అసైన్డ్ భూములు, ఇనామ్ భూముల లో వ్యవసాయం చేస్తున్న రైతులకు డి-పట్టాదారులు, అసైన్డ్ భూములు, ఇనామ్ భూములు కలిగిన రైతులు కూడా ఈపథకానికి అర్హులన్నారు.

ప్రభుత్వభూమి సాగుదారులు ఈ పథకానికి అర్హులు కారని తెలిపారు. దేవాదాయ భూములలో సాగుచేస్తున్న వారికి కౌలు రైతులతో పాటు మొత్తం లబ్ధి రెండు విడతలలో అక్టోబరు జనవరి నెలల్లో అందించడం జరుగుతుందన్నారు. అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ పథకం లబ్ధి కుటుంబానికి రూ. 20,000/లు మాత్రమే అని,కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈపథకం లబ్ధి అందించడం జరుగుతుందన్నారు. మీరు ఆకుటుంబానికి సంబం ధించినవారు కాని యెడల గ్రామ వార్డు సచివాలయం శాఖకు సంబంధించిన కుటుంబ సర్వేలో మీపేరుని వేరు చేసుకోవలెనని తెలిపారు. కుటుంబంలో లేనియెడల గ్రామలేదా వార్డు సచివాలయం శాఖకు సంబంధించిన కుటుంబ సర్వేలో పేరును నమోదు చేయించుకొని తరువాత సంబంధిత రైతు సేవాకేంద్రంలోని అసిస్టెంట్ ను సంప్రదించి గ్రీవెన్స్ మోడ్యుల లో దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. రైతు యొక్క భూమిని వెబ్ ల్యాండ్ లో వేరొక ఆధార్ తో లింకుచేసి ఉన్నట్లయితే సంబంధిత రెవిన్యూ సిబ్బందిని సంప్రదించి సరైన ఆధార్ ను లింకు చేసుకోవలెనని తెలిపారు. రైతు యొక్క భూమిని తప్పుగా ఆధార్ తో లింకుచేసిఉన్నా, చనిపోయినవారి భూమి మ్యుటేషన్ జరగవలసిఉన్నా, వెబ్ ల్యాండ్ లో ఆధార్ తో జతకాలేదని గుర్తించినా లేదా ఇతర వెబ్ ల్యాండ్ కి సంబంధించిన కారణాలకై సంబంధిత విఆర్ఓలేదా ఎంఆర్ఓను సంప్రదించి సరిచేసుకొన్న తరువాత రైతు సేవాకేంద్రంలోని అసిస్టెంట్ను సంప్రదించి గ్రీవెన్స్ మోడ్యులలో దరఖాస్తు చేసుకొనవచ్చునని తెలిపారు. అటవీ భూమి సాగుదారుల గిరిభూమి పోర్టల్ కు సంబంధించిన సమస్యలను గిరిజన సంక్షేమశాఖకు పంపించడం జరిగినదన్నారు. రాంగ్ ఆధార్, మ్యుటేషన్, మొదలగు సమస్యల పరిష్కారం కొరకు సంబంధిత ఐటీడీఏ పిఓని సంప్రదించి సరిచేసుకోవలెనని తెలిపారు. నోడేటాఫౌండ్ ప్రక్రియలో రైతుల యొక్క పేర్లు వెరిఫికేషన్ కి రాలేదంటే వారియొక్క భూమి రెవెన్యూ వెబ్ ల్యాండ్లో ఆధార్ తో జతకాలేదని గుర్తించి, వారు సంబంధిత రెవెన్యూ అధికారిని సంప్రదించి వారియొక్క ఆధార్ ను వెబ్ ల్యాండ్ లో లింకు చేసుకొనిన యెడల వారుకూడా అన్నదాత సుఖీభవ పథకంకి నమోదుచేసుకొనవచ్చునని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకంపై, పీఎం కిసాన్ పథకంపై రైతులకు ఉండే సందేహాలను గ్రామవ్యవసాయ సహాయకులను గాని, మండల వ్యవసాయ అధికారులను గాని, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లను గాని,జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలోగాని సంప్రదించి వారిసందేహా లను నివృత్తి చేసుకోవాలని ఆయన తెలిపారు.

హిందువుల తొలి పర్వదినం తొలి ఏకాదశి

ఏకాదశి, గురు పౌర్ణమి సందర్భంగా ఉపవాస దీక్షలతో రామాలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-చింతపల్లి : ఆషాడ మాసంలో వచ్చే మొదటి ఏకాదశిని తొలి ఏకాదశి అంటారని రామాలయ అర్చకులు (పూజారి) జగన్ అన్నారు. తొలి ఏకాదశిని పురస్కరించుకొని ఆదివారం స్థానిక రామాలయం తో పాటు వివిధ ఆలయాలలో తొలి ఏకాదశి సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జగన్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో వచ్చే తొలి ఏకాదశి కి విశిష్ట ప్రాధాన్యత ఉందన్నారు. తొలి ఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రి జాగారం చేసి మర్నాడు ద్వాదశి నాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ఆ తరువాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళన అవుతాయన్నారు. ఈ ఏకాదశి నుండే పండగలన్నీ మొదలవుతాయి. కాబట్టి దీన్ని తొలి పండగ అని దీన్ని తొలి ఏకాదశి అని పిలుస్తారన్నారు. ఈ ఏకాదశిని శయన ఏకాదశి అని కూడా పిలుచు కుంటారన్నారు. ఈరోజు నుంచి నాలుగు నెలల పాటు విష్ణుమూర్తి పాల కడలిపై శయనిస్తాడని, అందుకే దీనిని శయన ఏకాదశి అని సంబోధిస్తారని అంటారన్నారు. తొలి ఏకాదశి, గురుపౌర్ణమిల సందర్భంగా భక్తులు ఘనంగా నిర్వహించారు.. ఈ మేరకు తొలి ఏకాదశి , గురుపౌర్ణమిని పురస్కరించుకొని, ఆదివారం ఏజెన్సీలోని వివిధ ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. ఈ క్రమంలో భక్తులు ఉప వాసం ఆచరించడమే కాకుండా తెల్లవారుజాము నుంచి భక్తుల ఆలయాల వద్దకు చేరుకొని, భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్ర మాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలో ఉన్న రామాలయానికి భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో చేరుకున్న భక్తులు భక్తిశ్రద్ధలతో పూజకార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

తెరపల్లి క్వారీలో తెల్లరాతి గ్రానైట్ దోపిడీ...!

4.2 ఎకరాలకు అనుమతులు
20 ఎకరాల్లో తవ్వకాలు జరుపుతున్నట్లు గుర్తింపు
పాటించని పర్యావరణ నిబంధనలు
అనుమతులు లేకుండా బ్లాస్టింగ్ లు
తహశీల్దార్ తనిఖీలో వెలుగు చూసిన అక్రమాలు

విశాలాంధ్ర -చింతపల్లి: మండలంలోని పెదబరడ పంచాయతీ తెరపల్లి క్వారీలో తెల్ల రాతి గ్రానైట్ దోపిడీ జరుగుతోంది. తీసుకున్న అనుమతులకు నాలుగు రెట్లు అదనంగా లీజుదారులు తవ్వకాలు జరుపుతున్నారని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడడమే గాక స్థానిక గిరిజనులకు తీవ్ర ఇబ్బందికర పరిస్థితులు తలెత్తాయి. గిరిజనుల ఫిర్యాదుతో తనిఖీ లకు వెళ్లిన రెవెన్యూ అధికారుల తనిఖీల్లో నిబంధనలకు వ్యతిరేకంగా అనేక అక్రమాలు వెలుగుచూశాయి. తెరపల్లి గ్రానైట్ క్వారీలో అక్రమాలు జరుగుతున్నాయని స్థానిక గిరిజనులు ఇటీవల ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ఫిర్యాదు. చేశారు. గ్రానైట్ క్వారీ తవ్వకాలతో స్థానిక గిరిజనులు ఇబ్బందులు పడడమే గాక, అనేకమంది అస్వస్థతకు గురయ్యారని, గురవుతున్నారని, అదే క్రమంలో పంట పొలాల్లో క్వారీ వ్యర్థాలు డంపింగ్ చేస్తున్నారని, భూగర్భజలాలు అంతరించిపోతున్నాయని, తవ్వకాల్లోనూ ప్రభుత్వ నిబంధనలు పాటించడంలేదని ఫిర్యాదు చేశారు. దీంతో చింతపల్లి తహశీల్దార్ టి. రామకృష్ణ రెవెన్యూ సిబ్బందితో కలిసి తెరపల్లి వారిని పరిశీలించారు.

నిబంధనలకు మించి తవ్వకాలు

గ్రానైట్ తవ్వకాలు నిర్వహిస్తున్న తెరపల్లి క్వారీలో నిబంధనలకు మించి తవ్వకాలు జరుగుతున్నాయని, గ్రానైట్ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాన్ని సర్వే చేయడం ద్వారా అధికారులు తెలుసుకున్నారు. ఈ క్రమంలో క్వారీ నిర్వహణలో పలు అక్రమాలు బయటపడ్డాయి. 2022లో వైసీపీ ప్రభుత్వం తెరపల్లి గ్రామంలో సర్వే నంబరు 68/4, 6, 68/2లో 4.2 ఎకరాల్లో గ్రానైట్ త వ్వకాలకు లక్ష్మి ఎస్టీ మైనింగ్ లీజింగ్ లేబర్ కాంట్రాక్ట్స్ మ్యూచువలి ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కు అనుమతులను మంజూరు చేసింది. ఈ సొసైటీకి కడపకు చెందిన బానవతు పాండు అధ్యక్షుడుగా, స్థానిక గిరిజనులు సభ్యులుగా వున్నారు. 2022 నుంచి తవ్వకాలు జరుగుతున్నాయి. గ్రానైట్ తవ్వకాలకు 4.2 ఎకరాలు లీజుకు తీసుకున్నారు. కానీ 20 ఎకరాల్లో గ్రానైట్ తవ్వకాలు జరిపినట్లు తహశీల్దార్ పరిశీలనలో వెల్లడైంది. అసలు పర్యావరణ నిబంధనలు ఏ ఒక్కటి పాటించడం లేదు. తవ్వకాలకు బ్లాస్టింగ్ చేసేటప్పుడు అనుమతులు తీసుకోవడం లేదు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణ మాట్లాడుతూ అనుమతులు లేకుండా పేలుడు సామగ్రిని ఉపయోగించి బ్లాస్టింగ్ చేస్తున్నారన్నారు. క్వారీలో అక్రమాలను ప్రశ్నించిన స్థానిక గిరిజన మహిళ రమణమ్మను భాస్కరరావు అనే వ్యక్తి కులం పేరున దూషించాడని, దీనిపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసిందని తహశీల్దార్ తెలిపారు. గ్రానైట్ క్వారీలో జరుగుతున్న అక్రమాలపై గనుల శాఖకు నివేదిక పంపిస్తున్నా మన్నారు. తదుపరి చర్యలు సంబంధిత శాఖ అధికారులు తీసుకుంటారని ఈ సందర్భంగా తహశీల్దార్ రామకృష్ణ తెలిపారు.

పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి

విశాలాంధ్ర-గంగవరం: పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక. అప్పన్నబాబు పెంపకందారులకు విజ్ఞప్తి చేశారు. తమ కుక్కలకు విధిగా వ్యాధి నిరోధక టీకాలు వేయించి వాటికీ వచ్చే వ్యాధుల నుండి కాపాడుకోవాలని నెల్లిపూడి గ్రామీణ పశువైద్యశాల జూనియర్ వెటర్నరీ అధికారి పరిశిక. అప్పన్నబాబు కోరారు. ఈ సందర్భంగా వారు చేసిన పత్రికాప్రకటన లో 1985 జులై 6 న ఫ్రెంచ్ శాస్త్రవేత్త అయిన లూయిస్ ప్యాచ్చర్ సంక్రామిక వ్యాధి అయిన " రేబిస్ వ్యాధి " మొట్ట మొదటి సారిగా ఒక బాలునిపై ప్రయోగించి విజయవంతం అయినందువల్ల ప్రతీ సంవత్సరం జులై 6 న ప్రపంచ సంక్రమిక వ్యాధుల దినోత్సవం జరపడం జరుగుతుందని, సంక్రామిక వ్యాధులంటే మనుషులు ఎక్కువగా రోజు పశుపక్ష్యాదులు తో సంబంధం కల్గి ఉన్నందువల్ల వాటికీ వచ్చే వ్యాధులయిన బ్రుసెల్లోసిస్,అంత్రాక్స్, రేబిస్ వంటి వ్యాధులు మనుషులకు అలాగే మనుషల నుండి పశువులకు వచ్చే వ్యాధులను సంక్రామిక (జూనోటిక్) వ్యాధులు అంటారని వాటికీ చికిత్స కన్నా నివారణ మేలు అన్నట్లు ముందుగా వ్యాధి నిరోధక టీకాలు వేయించి వ్యాధి రాకుండా కాపాడుకోవాలని ప్రతీ సంవత్సరము జులై 6 న పశు సంవర్ధక శాఖ పెంపుడు కుక్కలకు సమీప పశువైద్యశాల యందు పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు ఉచితంగా వేస్తారని ఈ రోజు సంక్రామిక వ్యాధుల దినోత్సవ సందర్భంగా మండలం లో పెంపుడు కుక్కలకు రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడం జరిగిందని ఇంకా టీకాలు వేయించని కుక్కల పెంవకం దారులు పశువైద్యశాల లో సిబ్బందిని సంప్రధించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

కాసాపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగులో ఇంటింటికీ టీడీపీ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని కాసాపేటగ్రామంలో సుపరి పాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆదేశాలు సూచనతోఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం గూర్చి, ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు గూర్చి వివరించామని టీడీపీ నేతలు తేలు చంద్రశేఖర్, తెంటు వెంకటప్పలనాయుడులుతెలిపారు. గ్రామంలోని ఇంటింటికీవెళ్ళి తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం, రైతు సంక్షేమం తదితర పథకాలు గూర్చి వివరించారు. ప్రతీ రోజు 50ఇళ్లకు చొప్పున వెళ్లి సుపరిపాలన గూర్చి చెబుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ అభిమానులు, కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

ఏడాది పాలనపై ఇంటింటికి ప్రచారం

ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి

విశాలాంధ్ర -కొమరాడ: కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనపై కురుపాం శాసనసభ్యురాలు, ప్రభుత్వ విప్ తోక జగదీశ్వర్ ఆదివారం మార్కొండపుట్టి, పంచాయతీ, చిన్న మార్కొండపుట్టి గ్రామం లో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ ఎస్. శేఖర్ పాత్రుడు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరి హాజరయ్యారు గ్రామాల్లో ఆమె ప్రతి ఇంటింటికి వెళ్లి సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ప్రజలకు సంక్షేమము, అభివృద్ధి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టైగర్ డైరెక్టర్ , పువ్వల లావణ్య , క్లస్టర్ ఇంచార్జి గొట్టాపు త్రినాదరావు సర్పంచ్ జెంజేటి ఇందిర, ఎంపీటీసీ సభ్యులు దేవకోట వెంకట నాయుడు రాఘవ, క్లస్టర్ ఇంచార్జ్ లు బొంగు భాను, హిమరక బలరాం, సర్పంచ్ మజ్జి సుజాత , మజ్జి కిరణ్ ఎంపీటీసీ అధికారి సంతోషి రాజశేఖర్, అధికారి వేణు,బూత్ ఇంచార్జ్ లు, యూనిట్ ఇంచార్జి లు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో పొలిటిక్స్, జువాలజీ గెస్ట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలోగల ప్రభుత్వ శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న పాలి టిక్స్, జువాలజీ సబ్జెక్టులలో గెస్ట్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతల చలపతిరావు ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత సబ్జెక్ట్ లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో 55శాతం మార్కులు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. దీంతోపాటు పి హెచ్ డి, నెట్, సెట్ వంటి అదనపుఅర్హతలు, అనుభవం కలిగి ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు కళాశాల కార్యాలయంలో గాని,9849505940 నెంబరుకు సంప్రదించాలన్నారు. అర్హతలు కలిగిన వారు ఈనెల 9న కళాశాలలో నిర్వహించే ఇంటర్వ్యూలకు ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని ప్రకటనలో తెలిపారు.

పార్టీ కోసం కష్టపడిన వారికి గుర్తింపేది?

విశాలాంధ్ర-చింతపల్లి : వైకాపా కోసం కష్టపడి పనిచేసిన వారికి ఆ పార్టీలో గుర్తింపు లేకుండా పోయిందని ఆ పార్టీ చింతపల్లి మండల సోషల్ మీడియా కన్వీనర్ పెదపూడి మధు అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ వైకాపా ఆవిర్భావం నుంచి ఆ పార్టీ బలోపేతం కోసం సోషల్ మీడియా మండల కన్వీనర్ గా విశేష సేవలు అందించినప్పటికీ, పార్టీ కోసం శ్రమించిన తనకు ఆ పార్టీలో ఎటువంటి గుర్తింపును ఇవ్వకపోవడం, పార్టీ కోసం శ్రమించని వారికి ప్రాధాన్యత కల్పిస్తుండడంతో అసంతృప్తికి గురైన తాను పార్టీ ద్వారా సంక్రమించిన సోషల్ మీడియా మండల కన్వీనర్ పదవికి రాజీనామా చేయడంతో పాటు వైకాపాను వీడుతున్నట్లు తెలిపారు.

విశాలాంధ్ర
పేజీ : 3
అల్లూరి సీతారామరాజు
పార్వతీపురం మన్యం
సోమవారం 07, జూలై 2025

ఏకలవ్య జయంతి ఘనంగా వేడుకలు

విశాలాంధ్ర-మక్కువ: మన్యం పార్వతీపురం జిల్లా మక్కువ మండలం వెంకటాభైరిపురం లో తొలి ఏకాదశి సందర్భంగా ఇ రోజు ఏకలవ్య జయంతి నీ ఘనంగా జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంగం సభ్యులు మన్యం జిల్లా అధ్యక్షులు గొర్లి పోలీస్ మహిళ అధ్యక్షు రాలు గొర్లి సుజాత సాలహ దారులు గొర్లి సంగమేష్ గొర్లి హరి అలాగే స్టేట్ యూత్ జాయింట్ సెక్రటరీ పాలవలస శంకరావు గ్రామ ఎరుకులు కులస్థులు కలిపి ఘనంగా జరుపుకున్నారు.

హైడ్రో పవర్ ప్రాజెక్టు రద్దు చేయాలి

ఆదివాసీ గిరిజన సంఘం

విశాలాంధ్ర -అనంతగిరి: మండలం టోకూరు పంచాయితీ చిట్టంపాడు గ్రామంలో ప్రైవేట్ నవయుగ సంస్థ నిర్మాణం చేపట్టే హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రాంతాన్ని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర, జిల్లా కార్యదర్శి పీ.బాలదేవ్ అనంతగిరి జడ్పీటీసీ డి.గంగరాజు, టోకూరు పంచాయితీ చర్పంచ్ కె.మోసియా ఆధ్యర్యంలో పరిశీలించారు అనంతరం ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లోసురేంద్ర మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం 1/70,పీసా, అటవిహక్కుల చట్టానికి వ్యతిరేకంగా కేటాయించిన పెదకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులు రద్దు వేయాలనీ, టోకురు చిట్టంపాడు, గుమ్మకోట పంచాయితీ గుజ్జెలి హైడ్రో పవర్ ప్రోజెక్ట్ నిర్మాణానికి సర్వేలు నిలుపుదల చేయాలని 10 వేల మంది ఆదివాసులు జలసమాధి చేస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ అనుమతులు రద్దు వేయాలనీ డిమాండ్ చేశారు చిత్తంపాడులో నవయుగ సంస్థ నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ వలన టోకూరు,పెదబిడ్డ,లంగుపర్తి పంచాయతీపరిధిలో సుమారు 20 గ్రామాల్లో 2000 వేలకుపైగా ఆదివాసీలు నిర్వసితులుఅవుతారు పెదకోట గ్రామంలో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ వలన రెండు పంచాయితీ పరిధిలోని 20 గ్రామాలలో 5 వేల మంది ఆదివాసులు నిర్వ చితులు అవుతారు గుమ్మకోట పంచాయతీ పరిధిలోని గుజ్జేలి లో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ వలన సుమారు 20 గ్రామాలు ఆదివాసులు 5 వేల మంది ఆదివాసులు నిర్వాసితులు అవుతున్నారు. అనంతగిరి మండలంలో నిర్మిస్తున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ వలన 10 వేల మంది ఆదివాసులు జలసమాధి చేస్తున్న హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణ ఒప్పందాలు రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. పెద్దకోట అదానీ కంపెనీ హైడ్రో పవర్ ప్రాజెక్టు కు స్థానిక ఆదివాసీలను పెసా గ్రామసభకు సంప్రదించకుండా ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వం అనుమతులు ఇస్తూ జీఓ నెంబర్ 51 ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందని, దీన్ని తక్షణమే రద్దు చేయాలనీ ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తుంది. ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, అనంతగిరి జడ్పీటీసీ సభ్యులు డీ.గంగరాజు మాట్లాడుతూ పెద్దకోట హైడ్రో పవర్ ప్రాజెక్టు కెపాసిటీ 1800 మెగా వాట్స్ కు పెంచడమే కాకుండా, స్థానిక వాగు నుంచి 16.54 ఎంసీఎం నీటిని తరలించడానికి కూడా అనుమతి ఇచ్చిందని పెద్దకోట ప్రాంతం, రాజ్యాంగం ఐదవ షెడ్యూల్ క్రింద నోటిఫై చేయబడిన ప్రాంతమని షెడ్యూల్డ్ ప్రాంతంలో 1/70 చట్టం,అటవీ హక్కుల చట్టం,పెసా చట్టం ఆదివాసీలకు ప్రత్యేకమైన హక్కులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్ష అనుమతులు జారీ చేసిందని ఆదివాసీ హక్కుల పరిరక్షణ చట్టాలు,1/70 చట్టం ,పెసా చట్టం , అటవీ హక్కుల చట్టాలను ఉల్లంఘించడం అవుతుందని ప్రభుత్వం స్థానిక ఆదివాసీ గ్రామసభల ముందస్తు అనుమతి తీసుకోవాలని, ప్రభుత్వం అటువంటి అనుమతి తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 51 (ఎనర్జీ) తేదీ 30-6-2025 చట్టపరంగా చెల్లదని ఆ ప్రాంతంలో ఆదివాసీలు, వారి నీటి అవసరాల కోసం, అక్కడి వాగుల మీద ఆధారపడి జీవిస్తున్నరని అటువంటి వాగులనుంచి 16.547 ఎం సి ఎం నీటిని ప్రాజెక్టు కోసం తరలించడం వల్ల ఆదివాసులకు అపారమైన నష్టం జరుగుతుందని వారి మానవ హక్కులకు భంగం కలుగుతుందని ముందున్న ప్రభుత్వం,

ఎటువంటి కాంపిటీటివ్ బిడ్డింగ్ లేకుండా, ఆ ప్రాజెక్టును అదానీ కంపెనీకి సమర్పించడం ఆదివాసులు తీవ్రంగా వ్యతిరేకించారని సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం అటువంటి నిర్ణయం సరికాదని ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబుదారీగా ఉండవలసిన ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు దాసోహం కావడం దారుణమని గత వైసీపీ ప్రభుత్వం ఆదాని కార్పొరేట్ కంపెనీతో ఒప్పందం చేసుకుందని, నాడు అటువంటి నిర్ణయాలను ప్రజలు ప్రశ్నించారని ఆ నిర్ణయాన్ని ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం పున్హపరిశీలించకుండా, అదే అదానీ కంపెనీకి తిరిగి కట్టబెట్టడం దారుణమని గత వైసీపీ ప్రభుత్వనీకి నేటి చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి తేడా లేదనీ, అడుగుల్లో మడుగులు ఒత్తుతూ కూటమి పాలన ఉందని ప్రభుత్వం తక్షణం జీవో 51 (ఎనర్జీ) 30-6-2025 ను వెనక్కి తీసుకుని, ప్రాజెక్టును రద్దు చేయాలనీ లేని పక్షంలో ఆదివాసీ ఉద్యమం ఉధృతం చేస్తామని ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో టోకూరు పంచాయతీ చర్పంచ్ ,కిల్లో మోసియా ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఎస్,నాగులు పెద్దబిడ్డ ఎంపిటిసి సభ్యులు శ్రీమతి జయశ్రీ వంతల బుద్రయ్య వార్డు మెంబర్ బోయిన చంద్రన్న పెషా కమిటీ సభ్యులు పాంగి మద్దు గెమ్మెల భీమరాజు చిన్నరావు జీలాడ రవి కిల్లో నాయుడు మజ్జి అప్పన్న సేంబి చిన్నయ్య కొర్రా రామన్న తదితరులు పాల్గొన్నారు.

కురుపాం లో ఇంటింటికి సుపరిపాలన తొలి అడుగు...

విశాలాంధ్ర-కురుపాం: తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కురుపాం లో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమం ఆడహాక్ కన్వీనర్ కె వి కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజల సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలియజేశారు. . కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే అమలు చేసిన పథకాలు గుర్తుచేస్తూ రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మన్ కోలా రంజిత్, కర్రి శ్రీను,త్రిపుర, రామక్రిష్ణ, నాగరాజు, సాయి,నగేష్, త్రినాథ, మురళి, గంగులు, మిన్న, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయారూ........?

విశాలాంధ్ర- జియ్యమ్మ వలస: తనన్న వారు తగిలేస్తే తాను బ్రతికేదెలా? న్యాయము చేయాలంటూ జియ్యమ్మవలస పోలీసులను ఆశ్రయించిన ఓ మహిళ ఉదంతం మండలంలో వెలుగులోకి వచ్చింది. మండలంలోని గడసింగు పురం గ్రామానికి చెందిన గరుగుబిల్లి రాజు, దమయంతి దంపతుల కుమార్తె అమూల్య ను అదే గ్రామానికి చెందిన బొమ్మాళి రాజారావు 2021 లో వివాహం చేసుకున్నాడని కొన్నాళ్లపాటు వీరిద్దరి దాంపత్యం సజావుగా సాగిందని అమూల్య పోలీసులకు తెలిపింది. అనంతరం వారిద్దరి మధ్య పరస్పర విభేదాలు రావడంతో రాజారావు తండ్రి బొమ్మల ప్రకాశ్, తల్లి రవణమ్మ ఆడపడుచు పెద్దింటి నీలవేణి ముగ్గురు కలిసి వేధింపులకు గురి చేయడంతో అమూల్య తన కన్నవారింటికి వచ్చినట్లు ఫిర్యాదుల పేర్కొంది. కొద్దిరోజులు పోయాక తన తమ్ముడు గరుగుబిల్లి ఎలియాస్ మరదలు కలిసి అమూల్యను తమ ఇంటి వద్ద ఉంటే ఒప్పుకోమని.వెంటనే ఇల్లు వదిలి వెళ్లిపొమ్మని అనడంతో ఆమె స్థానిక సిపిఎం నాయకుడు కూరంగి సీతారాంతో కలిసి రెండు వారాల క్రితం పార్వతిపురం ఎస్పీ ఫిర్యాదు చేసినట్లు తెలిపారన్నారు..ఆదివారం ఉదయం తన భర్త బొమ్మల రాజారావు ఇంటి వెల్లగా రాజారావు అమూల్యను ఇష్టం వచ్చినట్లు తిట్టి కొట్టాడని జీఎం వలస పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసింది దీంతో ఎస్పై ఎన్ ప్రశాంత్ కుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పార్వతీపురం జిల్లా పశువైద్య కార్యాలయంలో పెంపుడుకుక్కలకు టీకాలు కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం: ప్రపంచ జూనోసిస్ దినోత్సవ సందర్భంగా ఆదివారంనాడు జిల్లా ప్రాంతీయ పశువైద్య కేంద్రంలో పెంపుడుకుక్కలకు యాంటీ రాబీస్ టీకాలను వేసేకార్యక్రమాన్ని పశువైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ చింతాడ దీనకుమార్ ఆధ్వర్యంలో చేపట్టారు. పలువురు యజమానులు తమ పెంపుడు కుక్కలను తీసుకొనిరాగావాటికి టీకాలు వేయడంతోపాటు పెంపకంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించినట్లు ఆయన తెలిపారు. నేటికాలంలో ఎక్కువ మంది పెంపుడు కుక్కలను పెంచుతున్నందున ఇంట్లో తీసుకోవలసిన జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఆయన వరల్డ్ జునోసిస్ డే గూర్చి తెలియజేస్తూ చాలామంది పెంపుడు జంతువులను పెంచుకుంటారని, వ్యవసాయ కుటుంబాలలో పెంపుడు జంతువులు ఎక్కువగా ఉంటాయని చెబుతూ జంతువుల నుంచి మనుషులకు మనుషుల నుంచి జంతువులకు సంక్ర మించే వ్యాధులనే జునోసిస్ అంటారు. ఇలాంటి వ్యాధులను ఇప్పటివరకు 100కు పైగా గుర్తించారన్నారు.వీటిలో రేబీస్ వ్యాధి ప్రమాదకర మైనదన్నారు. జునోటిక్ వ్యాధుల్లో అంత్రాక్స్ కూడా ప్రాణాంతకమైనదన్నారు. ఈవ్యాధి పచ్చి గడ్డి ద్వారా పశు వులకు సంక్ర మిస్తుంది. గాలి ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందని తెలిపారు. మూగజీవాల ద్వారా సోకే వ్యాధులో ర్యాబీస్ ఎక్కువగా పిచ్చికుక్క, నక్క, ముంగీస, తోడేలు కాటుతో ఈవ్యాధి వస్తుందన్నారు.పశువులు, జంతువులు, పక్షులు, కోళ్లకు కాలానుగుణంగా ఇవ్వాల్సిన వ్యాధి నిరోధక టీకాలను చేయించాలన్నారు. పెంపుడు కుక్కలకు యాంటీ రాబీస్ టీకాలు వేయిం చాలన్నారు. జీవరాశి మనుగడకు జీవ వైవిధ్యం చాలా అవసరమని,అందుకే జంతువులను రక్షిస్తూ, వాటినుండి వచ్చే వ్యాధులనుండికూడా రక్షణపొందే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలోఎంఆర్ నగరం పశువైద్య అధికారి డాక్టర్ చక్రధర్, ఎల్ ఎస్ ఏ రమణ, సిబ్బంది సచివాలయ వెటర్నరీ సహాయకులు, గోపాలమిత్రలు,రైతులు, పెంపుడు జంతువులు యజమానులు పాల్గొన్నారు.

చెముడు గ్రామంలో ఘనంగా దేశం తల్లి వారాలు

విశాలాంధ్ర - మక్కువ: మన్యం జిల్లా మక్కువ మండలంలో చెముడు గ్రామంలో ఆదివారం ఘనంగా దేశమ్మ తల్లి వారాలను గ్రామ పెద్దలు సమక్షంలో నిర్వహించారు, ముందుగా అమ్మవారి ఇంటిదగ్గర పూజలు నిర్వహించి, గ్రామంలో పురవీధుల్లో, మేళ తాళాలతో డప్పులు వాయిద్యాల మధ్య ఊరేగింపుగా భక్తిశ్రద్ధలతో, గ్రామస్తులు కుటుంబాల సమేతంగా బయలుదేరి, దేశమ్మ తల్లి వనము కు చేరుకొని మొక్కలు చీర జాకెట్టు చెల్లించుకున్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, గొంగాడ భూషణరావు, ఎంపీటీసీ, చింతల గోపాలకృష్ణ వైయస్సార్సీపి నాయకులు, బొంగు భీమలింగేశ్వరరావు మరియు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

నీటిలోనే గండి పోశమ్మ అమ్మవారు.....

విశాలాంధ్ర-దేవీపట్నం: గోదావరిలో వరదనీరు గణనీయంగా పెరగటంతో నీట మునిగిన అమ్మవారు ఇంకా నీటిలోనే ఉండటం గమనార్హం. ఏటా వచ్చే గోదావరి వరదలుకు ముంపు గ్రామాలు ఖాళీ చేసినా అమ్మవారికి గోదావరి గండం నుంచి విముక్తి కలగలేదంటే నిజం. ఇది నిన్న మొన్న విషయం కాదు గత ఐదు సంవత్సరాలుగా ఇదే తతంగా వరదలు రావటం అమ్మ వారు నీట మునగటం పరిపాటిగా మారింది. అధికారులు నివేదికలు అవి స్వీకరించటం పరిపాటిగా మారిందంటే విశేషం ఏమిలేదు. ఎన్నో నివేదకలు మరెన్నో అంచనాలు అమ్మవారి మనుగడకు స్థాన చలనానికి మార్గం లేదు. ప్రభుత్వాలు మారినా నిర్వాసితులు లానే అమ్మవారి పరిస్థితి మారలేదంటే పరిస్థితి ఏ పాటిదో ఇట్టే అర్థం అవుతుంది. ఇది దేవదాయ ధర్మదాయ శాఖ కూడా మామూలే అయిదంటే అతిశయోక్తి కాదు. ఈ పరిస్థితి ఇంకెన్నాళ్లు అంటూ భక్తులు ప్రశ్నిస్తున్నారు.

కూటమి ప్రభుత్వంతో ప్రతి ఇంటా సంతోషం

విశాలాంధ్ర-జీకే వీధి : కూటమి ప్రభుత్వంతో గిరిజన కుటుంబాలలో ఆనందం వెలువీరుస్తుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గూడెం కొత్త వీధి మాజీ మండల కార్యదర్శి మామిడి నాగేంద్ర, సంకాడ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు అన్నారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ ఏడాది సువరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమంలో పాడేరు ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి పార్టీ ఆదేశాల మేరకు గూడెం కొత్త విధి మాజీ మండల కార్యదర్శి మామిడి నాగేంద్ర, సంకాడ పంచాయతీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు ఆధ్వర్యంలో ప్రజలకు అందించిన అనేక సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన రైతు భరోసా పెన్షన్,తల్లికి వందనం,దీపం పథకం,యువతకు ఉద్యోగాలు,అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ,సంవత్సరంలో రాష్ట్రానికి తెచ్చిన కంపెనీలు పలు పథకాలపై ప్రజలకు వివరించారు. సంకాడ పంచాయతీలోని డింగిరాయి,చిత్తమామిడి, కొమ్మరపల్లి,చిన్నజడుమురు, గ్రామాల్లో సంకాడ తెలుగుదేశం పార్టీ నాయకులు విస్తృత ప్రసారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు మాట్లాడుతూ ఏడాది కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను గిరిజన కుటుంబాల చెంతకు చేరాయన్నారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని, జగన్ మామ పాలనతో అభివృద్ధి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని. కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధి పై దృష్టి సారించడంతో గిరిజనలు ఆనందం వ్యక్తం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు,యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు,భూత్ ఇంచార్జ్ సద్ద బుజ్జి పదాల్,పిసా కమిటీ అధ్యక్షులు ఉలం బాబురావు, కోశాధికారి దేశగిరి సంజీవ్ రావు,సహాయ కార్యదర్శులు గంగరాజు,రాధమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధకటేకాలు

విశాలాంధ్ర-అనంతగిరి : ప్రపంచ జూనోసిస్ దినోత్స వంను పురస్కరించుకుని జూలై 06 తేదీన కాశీపట్నం ,అనంతగిరి పశు వైద్యశాలలో 68 పెంపుడు కుక్కలకు ర్యాబీస్ వ్యాధి నివారణ టీకాలు వెయ్యడమైనదని పశువైద్యాధికారి సాగర గణేశ్వరరావు తెలిపారు. పెంపుడు జంతువుల పెంపకందారులకు మరియు ప్రజలకు జంతువుల నుండి మనుషులకు సోకే జూనోటిక్ వ్యాధులు ముఖ్యంగా ర్యాబీస్ మరియు ఆంత్రాక్స్ వ్యాధులు యొక్క నివారణ చర్యలు,ముఖ్యంగా ర్యాబీస్ వ్యాధి వైరస్ వల్ల సోకే ప్రాణాంతక వ్యాధి. ఏటా ర్యాబీస్ వ్యాధి సోకి వేళ్లలో మృత్యువాత పడుతున్నారు. ర్యాబీస్ వ్యాధిసోకితే చికిత్స లేదు నివారణ ఒక్కటే మార్గం. జంతువుల నుండి మనుషులకు సోకే పశువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి క్రమంతప్ప కుండా పెంపుడు కుక్కలకు ర్యాబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేయిస్తే ర్యాబీస్ వ్యాధి నుండి కాపాడుకోవచ్చును. ఈ కార్యక్రమంలో పినకోట గ్రామీణ పశువైద్య కేంద్రం జూనియర్ వెటర్నరీ అధికారి శ్రీనివాస్ సచివాలయ పశుసంవర్ధక సహాయకులు పాల్గొన్నారు.

మొర్రిగుడ గ్రామానికి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాలి

సిపిఎం మండల నాయకులు సురేష్

విశాలాంధ్ర-దుంబ్రిగుడ: గసభ పంచాయితీ మర్రిగూడ గ్రామానికి సిసి రోడ్డు తక్షణమే నిర్మించాలని సిపిఎం పార్టీ మండల నాయకులు, గసభ పంచాయితీ మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో సుమారు 58 లక్షల రూపాయలు తారురోడ్డు మంజూర అయిందని, అధికారులు, ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా కాంట్రాక్టర్కు బిల్లులు నిలిచిపోవడంతో రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని వాపోయారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ దృష్టిలో తీసుకుని వెళ్లడం జరిగిందని చెప్పారు. అరకు నియోజకవర్గం ఎమ్మెల్యే దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయినా సరే రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సౌకర్యం బాగోలేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనారోగ్యం కు గురైనప్పుడు అంబులెన్స్ రాలేని పరిస్థితి ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రోడ్డు నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేటమామిడి సెంటర్లో వాహనాలు తనిఖీ

విశాలాంధ్ర - అడ్డతీగల : స్థానిక మండల కేంద్రం వేటమామిడి జంక్షన్లో వాహనాలను తనీకీ చేస్తున్న సీఐ బి. నరసింహ మూర్తి గత కొన్ని నెలలుగా యువతకు మారుమూల గ్రామ ప్రజలకు గంజాయి మాదకద్రవ్యాలపై వినియోగించడం తరలించడంపై జరిగే ప్రమాదాన్ని తెలుపుతూ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న అక్కడక్కడ గుర్తుతెలియని వ్యక్తులు మైదాన ప్రాంతాలకు చెందిన వారు గంజాయి రవాణాకు పాల్పడుతున్నారు అమాయక గిరిజనులు వారికి సహకరించి ఇబ్బందులు పాలవుతున్నారని ఈరోజు ఆదివారం సాయంత్రం వేటమామిడి జంక్షన్లో వాహనాలు తనిఖీ చేసి ఆ గ్రామ యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు మారకద్రవ్యాలు తరలించివారు ఎంత తప్పు చేస్తున్నారు వారికి సహకరించిన వారు కూడా ఆ శిక్షకు బాధ్యులవుతారని కావున మీలో ఎవరో కూడా ఎవరికీ సహకరించద్దని ఆయన ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామ పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పాచిపెంట లో సుపరిపాలనలో తొలి అడుగు

విశాలాంధ్ర-పాచిపెంట : పాచిపెంట మండలం పాచిపెంట గ్రామంలో ఆదివారం జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు నడిపిల్లి మహారాబాబా, సాలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పూసర్ల నర్సింగరావు, ఎంపీటీసీ పల్లెడ ఉమామహేశ్వరరావుపాల్గొన్నారు. గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ఈ సంవత్సరకాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరించి, కరపత్రాలను పంపిణీ చేశారు.

గ్రామ సమస్యలపై పరిష్కార దిశగా ప్రయత్నం చేస్తాం

- జనసేన నాయకులు ఊలం ఈశ్వర్

విశాలాంధ్ర-జీకే వీధి: మండలంలోని సంకాడ పంచాయతీ కుమ్మరిపల్లి గ్రామంలో పర్యటించిన జనసేన సంకాడ పంచాయతీ అధ్యక్షులు ఊలం ఈశ్వర్ రావు గ్రామస్తులు పిలుపుమేరకు ఆయన అనేక సమస్యలపై ఆరా తీశారు. గ్రామానికి సరైన రోడ్డు, మంచినీరు ప్రభుత్వ భవనాలు లేవని వాటిని మంజూరు దిశగా పై అధికారులకు తెలియజేస్తామని జనసైనికులు ముందుండి నడిపించేందుకు ప్రయత్నం చేస్తామని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంకాడ పంచాయతీ జనసేన ఉపాధ్యక్షులు దుచ్చరి కోటి బాబు,ప్రధాన కార్యదర్శి జర్త బాబురావు,ఐటీ ఇన్చార్జ్ వంతల రాజుబాబు గ్రామస్తులు జనసేన వీర మహిళలు తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

సోమేశ్వరరావు మాస్టర్ సేవలు మరువలేనివి

ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు

విశాలాంధ్ర-పాలకొండ: ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన చింతలూరు సోమేశ్వరరావు మాస్టారు సేవలు మరువలేనివి అని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు పేర్కొన్నారు ఆదివారం పాలకొండలో ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో సోమేశ్వరరావు మాస్టారు రిటైర్మెంట్ సందర్భంగా హాజరైన శ్రీనివాసులనాయుడు మాట్లాడుతూ సోమేశ్వరరావు మాస్టారు ఏ ప్రాంతంలో పనిచేసిన ఆ ప్రాంత ప్రజలతోనూ విద్యార్థిని విద్యార్థులతోనూ తల్లిదండ్రులతోనూ మంచి గురువుగా పేరు తెచ్చుకున్నారని తోటి ఉపాధ్యాయులతో మమేకమై పని చేసే వారనిఈ సందర్భంగా గుర్తు చేశారు ఉపాధ్యాయ ఉద్యోగ సంఘాల్లో కూడా చురుకైన పాత్ర పోషించి ఉపాధ్యాయ హక్కుల కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు అనంతరము ఘన సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబాబు హేమిని ప్రసాద్ వాసుదేవరావు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు అభిమానులు పాల్గొన్నారు. ..